ఆరింటిదాకా ఎక్కడున్నాయో తెలీదు, ఆకాశంలో గబగబా సమావేశమై జడివాన కురిపించాయి మబ్బులు. ఉరుములు, మెరుపులు లేవు. మబ్బులు కుట్రదారులలాగ, గాలి వాళ్ళ గుసగుసల్లాగ తోచింది శ్రీనివాసరావుకి. కుట్ర ముఖ్యంగా తనమీదే అనిపించింది. ఎందుకంటే, చాలామంది ఏదో ఆశ్రయం చూసుకుంటున్నారు తడిసిపోకుండా. కొంతమంది రిక్షాల్లో పోతున్నారు.

రెండు పనులు చెయ్యాక మబ్బులు చేసిన కుట్రకి పీటర్‌లా తలొగ్గి నడుస్తున్నది తను ఒక్కడే.

పీటర్ సగంలోనే చచ్చిపోతాడు కదూ ఆ పాట సినిమాలో? అయినప్పుడు "హాలియన్ పీటర్" అని దానికి పేరెందుకు పెట్టాడు కవి? వెర్రివాడా? అయుండాలి. ఇంత బాస్తిగా ఉన్నవాళ్ళందరికీ వెలక్కాయంత వెర్రి ఉంటుందిట.

వెలక్కాయలకోసం పరిగెత్తిపోయి, చెట్లెక్కి చేతులు విరగగొట్టుకున్న రోజులే బావుండేవి సుమా! మొయ్యలేని బరువుగా తయారయింది బతుకు ఇప్పుడు.

ఆ రిక్షాలో కూర్చున్న పిప్పళ్ళబస్తా ఎంత బరువుంటాడు? . . .

శ్రీనివాసరావు ఆలోచనలు ఇలా ఓ క్రమంలేకుండా పోతున్నాయి.

ఇల్లు చేరుకున్నాడు. గేటు తెరిచి ఆవరణలో ఉన్న ఔట్‌హౌస్‌వైపు నడిచాడు. అది రెండు గదుల ఇల్లు. ఓ గదిలో శ్రీనివాసరావు ఉంటున్నాడు. పక్కగదిలో ఓ అమ్మాయి ఉంటోంది.

అప్పుడు ఆమె బయటినించి వచ్చి గొడుగు ముడిచి గోడవార పెట్టి తాళం తీస్తోంది.

పూర్తిగా తడిసి నీళ్ళోడుతున్న శ్రీనివాసరావువైపు ఓమాటు చూసింది.

తన గది తలుపు తీసుకుని లోపల ప్రవేశిస్తూ 'చాలా గడసరి' అనుకున్నాడు శ్రీనివాసరావు ఆ అమ్మాయిని గురించి. 'రోజూ గొడుగు పట్టుకు వెళుతుంది. వాన వస్తే గొడుగు వేసుకు వస్తుంది. రిక్షా ఖర్చులు ఖర్చవవు. తడవదు!'

బూట్లు విప్పడానికయినా ఓపికలేక కుర్చీలో భారంగా కూలబడ్డాడు శ్రీనివాసరావు. ఎదురుగా ఉన్న నిలువుటద్దంలో తడిసి ముద్దయిపోయిన తన తల, నీళ్ళు కారుతున్న ముఖం అసహ్యంగా కనిపించాయి.

'ఈ అవస్థలో నన్ను చూడగానే ఆ అమ్మాయికి జోకు వచ్చిఉంటుంది!' అనుకున్నాడు అతను.

పనిచేసే పిల్ల పరిగెట్టుకువచ్చింది. అది మూగది. కాని దాన్ని అందరూ వెర్రి దంటారు. కత్తిరించేసిన జుట్టుతో, మాసిన బట్టలతో అసహ్యంగా ఉంటుంది.

'కాని దీన్ని చూస్తే నా కసహ్యం కలగడంలేదు. పైగా, జాలివేస్తోంది.' అనుకున్నాడు శ్రీనివాసరావు.

అది టేబుల్‌మీద ఉన్న ఫ్లాస్కు తీసుకుంటోంది.

"ఎందుకు కదిపే?" అని కసిరాడు శ్రీనివాసరావు.

మామూలు మనం మాట్లాడినంత వేగంగా వెర్రిది వేళ్ళతో భావాన్ని వ్యక్తం చెయ్యగలదు. ఎటొచ్చీ కొత్తవాళ్ళకి దాని సొద పూర్తిగా అర్థంకాదు. కాని శ్రీనివాసరావుకి అలవాటే.

అది బొటనవేలిని నోటిదగ్గరికి తీసుకువెళ్ళింది.

*సహాయాపు బొత్తిగా అమాయకుడు అని ఎవరిని గురించి అనుకుంటామో, అతను మనపట్ల తెలివితక్కువగా ప్రవర్తిస్తే, వెంటనే వారించడానికి, మందలించడానికి ప్రయత్నించం. అతని తెలివితక్కువకు వెలక్కాయంతవెర్రి లేదా పిచ్చి తోడైతే ... ఆ యిద్దరిలో వెర్రి మగవాడిదై, ఆడపిల్ల పాలిట వలపుగా మారితే...*

ఒక అరచెయ్యి పైగా రెండో అరచెయ్యిని ఉంచింది. మరివాన్ని సంజ్ఞలతో కాఫీ ఫ్లాస్కునిండా పోయించి తీసుకువస్తానన్న భావాన్ని ప్రదర్శించింది.

'ఆ సంగతి నాకు తెలియదనుకుంది వెర్రిముండ!' అని శ్రీనివాసరావు దానిపై జాలితో కరిగిపోయాడు.

"ఇంత వానలో ఎందుకని?" అని అరిచాడు కోపంగా.

బాబుగారి కోపం గుట్టు దానికి ఎరికే! చేతులు రెండూ ఒకదాని కొకటి లప్పగా భుజాలపైన వేసి ఒళ్ళు కొంచెం ముడుచుకుంది. తరవాత గ్లాసు పట్టుకుంటున్నట్టు చెయ్యి పెట్టి దానిమీద ఊదింది. తాగడం అభినయించి నవ్వింది.

'చలి వేస్తోంది కనక వేడికాఫీ తాగితే హాయిగా ఉంటుంది కదా' అని చెప్పడం దాని ఉద్దేశం అయినట్టు గ్రహించాడు శ్రీనివాసరావు.

'ఎంత మంచి పిల్ల ఇది!' అనుకున్నాడు వానలోకి దూసుకుపోయిన వెర్రిదాన్ని చూస్తూ.

'మంచితనం అంటే వెర్రితనం కాబోలు లోకానికి. దీనిలాకాదు ఈ పక్కగది అమ్మాయి. చెడ్డ గడుసుదీ, బతకనేర్చినదీనూ. ఈ ఇంట్లోకి ఆవిడ వచ్చి ఏడాది అవుతుందా? . . . ఊహూఁ . . . మూడువారాలవుతుంది. ఎన్నాళ్ళయితేనేం? ఆవిణ్ణిచూసినప్పుడల్లా తనకి అదోలా ఉంటుంది. యౌవనపు సొంపు ఒలికించే ఆవిడ శరీరపు వంపులు కొక్కేల్లా మనసుని పట్టి లాగుతాయి. ఆ బాధ తీవ్రమైనప్పుడు ఆవిణ్ణి ఓ లెంపకాయ కొట్టాలనిపిస్తుంది తనకి.

తను ఆఫీసుకి బయలుదేరుతున్నప్పుడో, తిరిగి వచ్చినప్పుడో, బాత్‌రూందగ్గరో, ఎక్కడో అక్కడ తారసిల్లుతూఉంటుంది, ఆ అమ్మాయి ప్రతిరోజూ.

చురుగ్గా ఆవిడ తల తిప్పి చూసినప్పుడు సొగసుగా కదిలే జడ తన పాలిటి పాశంలా కనిపిస్తుంది.

ఫిగర్ బావుంటుంది. కాని నలుపు. అయినా కళ్ళలో మంచి మెరుపు ఉంది. ఈమధ్య తారసిల్లినప్పుడల్లా చూపులతో పలకరిస్తోంది ఆ అమ్మాయి. వెక్కిరింపుగా చూస్తుందేమో అని తన అనుమానం.

తనవైపు ఎవరైనా చూసినప్పుడల్లా తనలో ఏదో లోపాన్ని వాళ్ళు గమనిస్తున్నట్టు అనిపిస్తుంది శ్రీనివాసరావుకి. కాలర్ సరిగా ఉండకపోవచ్చు. టక్ చేస్తున్నప్పుడు షర్ట్ వెనకభాగాన్ని సరిగా దోపాడో లేదో? అందరూ చూసేటట్టు బూటు ముడివేశాడా తను? ఇహ

ధ్రుదాభట్ల నరసింగరావు

క్రాపింగ్‌ని గురించి ఒకేసరి. ఎప్పుడైనా ఆఫీసులో స్నేహితుల్ని కలుసుకుంటూ ఉంటాడు ... హోటల్లో ఎప్పుడూ వెటకారం తొంగిచూస్తూ ఉంటుంది.

"నీ పక్కగదిలో ఆ హిందీ టీచర్ వచ్చాక నీకేమైనా సదుపాయంగా ఉందా, బ్రదర్?"

"శ్రీనివాసరావు గొప్పవాడురా. ఆడవాళ్ళ జోలికి పోడు."

ఇదీ ఇవాళ తన స్నేహితులలో జరిగిన సంభాషణలో ఒక భాగం. ఆడవాళ్ళ విషయంలో తను అసమర్థుడని వాళ్ళ భావం. ఒప్పు మందురా?

నిజమే. తను ఎప్పుడూ ఆడవాళ్ళని పలకరించ లేదు. కాని తన స్నేహితులు ముందుముందు ... పేలకుండా ఉండాలంటే ఈ పక్కగది అమ్మాయి . . .

ఆవిణ్ణి చూసినప్పుడల్లా తన మనసే ... పెడుతూంది.

ఆమెని ఏదో చెయ్యాలనే కసి!

ఏం చెయ్యాలేనేమో అనే నిస్పృహ!

వీటి నడుమ నలిగిపోతున్నాడు శ్రీనివాసరావు.

ఆ రెండు గదులమధ్య ద్వారం ఉంది. దాని తలుపులు శ్రీనివాసరావు గదివైపు గడియపెట్టబడి ఉన్నాయి. కాని ఆ అమ్మాయి గదివైపు గొళ్ళెం పెట్టుకోడానికి వీలులేదు.

ఆ తలుపుమీద పడింది శ్రీనివాసరావు దృష్టి.

తనకున్న సాధనాలని ఉపయోగించుకుని సుఖపడ ... నేర్చింది ఆ అమ్మాయికి. నేనో? గొడుగుండీ ఇంట్లో పెట్టుకున్నాను. జేబులో డబ్బుండీ, రిక్షావాడికి ... ఇవ్వాలంటే రోష పెట్టగా కూర్చోలేక తడిసి వచ్చేశాను.

తనమీద జాలీ, ఆ అమ్మాయిమీద కోపం రెండూ ఒక్కసారే కలిగాయి శ్రీనివాసరావుకి.

వెర్రిది వెళ్ళిపోతూ ఓరవాకిలిగా వేసిన తలుపులు గాలి విసురుకి బార్లా తెరుచుకున్నాయి.

చీకటిపడుతూంది. ఔట్‌హౌస్ చుట్టూ వాన పెట్టని గోడలా ఉంది.

ఏం చెయ్యాలి ఆ అమ్మాయిని?

ఒక్కసారి గాఢంగా కౌగలించుకుని . . .

లేదా చాచి దవడమీద ఓ లెంపకాయ లాగి . . .

ఎక్కడో పిడుగు పడింది, మెరుపు వెల్లి ... ధ్వనితో. శ్రీనివాసరావు లేచాడు. మధ్య తలుపు గడియ మీద చురుగ్గా చెయ్యి వేశాడు.

'ఆ . . .' మూగదాని గొంతు వినబడింది.

అటు చూశాడు దానివైపు.

కాఫీ బల్లమీద ఉంచుతూ, పక్కగదివైపు చూసి, బొటనవేలు చూపుడువేలుతో కళ్ళకింద రాసుకుంటూ కన్నీళ్ళు కార్చడం సూచించింది, పక్కగదిలో అమ్మాయి ఏడుస్తోంది అని.

కొంచెం ఆశ్చర్యపోయాడు శ్రీనివాసరావు.

అంత ఒయ్యారంగా ఏ బాధ లేనట్టు తిరిగే అమ్మాయి ఏడవడమా?

వెర్రిది వెళ్ళిపోయింది.

మెల్లిగా చప్పుడు లేకుండా గడియ తీసి తలుపులు తెరిచాడు శ్రీనివాసరావు.

2

పూర్తిగా తడిసి వచ్చిన పక్కగది ఆయన వింత

# ఔట్ హౌస్ లో అనూరాధ



[illegible] గురించి ఆలోచిస్తూ లోపలికి వచ్చి బట్టలు మార్చుకుంటూంది అనూరాధ. ఉడుకుతనం మిందా కమ్ముకువచ్చి. కాని మరీ ఇంత అన్యాయం గానా?

ఆయన పేరు శ్రీనివాసరావుట. ఈ ఇల్లుగలావిడే చెప్పింది. ఏదో ఆఫీసులో పని అయి ఉంటుంది. తనిక్కడికి వచ్చి నెల అయింది. అయినా, తను ఈ నెల్లాళ్ల లోను ఒక్కసారయినా మాట్లాడుకోలేదు. మొగాడనే రాడు, ఎందుకో అతనివైపు చూసినప్పుడల్లా, 'మా రెండు కళ్లా చూస్తారు? నాలో ఏమిటి లోపం?' అని ప్రశ్నిస్తున్నట్టున్న అతని కళ్లు చూసి పలకరించడానికి వెనకాడేది.

పోనీ, అతనైనా చొరవ తీసుకున్నాడా? లేదు. తనని తప్పుకు తిరుగుతాడు పైగా.

అతని బిడియం చూస్తుంటే ఆమెకి అతనిపట్ల ఆసక్తి పెరుగుతూంది. బాత్‌రూమ్‌కి దానికి అతని గది పక్కనుంచే వెళ్లాలి. తను ఎంతో అది తెముల్చుకుని స్కూలుకి వెళ్లాలిగనక పెందరాడే లేస్తుంది.

అత నలా కాదు.

ఒక్కోరోజున తొమ్మిదింటికి కారియర్ వచ్చి వెళ్ళేది లేవగా హడావిడిగా లేచి కాలకృత్యాలు తీర్చుకొని తింటే రెండు మెతుకులు తిని వెళ్లిపోతాడు. ఒక్కోసారి ఏదో అర్జంటు పని ఉన్నట్టు తనకన్నా ముందు లేచి స్నానాదులు కానిచ్చేస్తాడు. తరవాత చేసే పని, తీరా

రేడియో పెట్టుకు పడుకోవడం. అతను సరిగా ట్యూన్ చెయ్యడో లేక ఆ రేడియోలో ఏదో లోపం ఉందోగాని రెండుమూడు స్టేషన్లు ఒకేసారి వినిపిస్తాయి. కూర్చున్న చోటు కాస్త రుమాలుతో దులుపుకోవడం లాంటి అలవాట్లేమీ అతని కున్నట్టు లేవు. పొద్దున్న వేసుకున్న ఇస్త్రీబట్టలు సాయంకాలానికి వెనకవైపు దుమ్ముకొట్టుకుపోయి ఉంటాయి.

సాయంకాలాలు అప్పుడప్పుడు పక్కగదిలోనించి ఏవో మాటలు అస్పష్టంగావినబడేవి అనూరాధకి. గదిలో ఆయన తప్ప ఇంకెవరూ ఉండేవారుకారు. ఆ మాటలుకూడా ఏవో నాటకాలలో పోర్షన్లలా ఉండేవి. మొన్న ఆమధ్య ఇంటి యజమానురాలు శాంతమ్మగారితో చెప్పింది ఈ సంగతి. అవును. నాటకాల్లో వేస్తూంటాట్ట. పోర్షన్లు చదవడమేనా, నవ్వులూ, ఏడుపులూ లాటివి ప్రాక్టీసు చేస్తున్నాడా? అబ్బే, అదేమీ లేదు. వట్టి మాటలే వినబడుతున్నాయి. అతను నాటకాల్లో వేస్తున్నా డనేసరికి మంచి కళాకారుడని ఊహించింది అనూరాధ. అంత నిర్లిప్తత కళాకారులకే ఉంటుందని ఆమధ్య ఏదో సీరియల్లో చదివింది తను. శ్రీనివాసరావు రూపాన్ని మనసులో చిత్రించుకోవడం అనూరాధ కొక హాబీ అయిపోయింది. సన్నగా పొడవుగా ఉంటా డతను. ఒత్తుగా నల్లగా మెరిసే జుట్టు. ఉంగిరాలజుట్టు కాకపోయినా, పట్టులా ఉంటుందేమో ముచ్చటగాఉంటుంది. మనిషి మంచి పసిమిఛాయలో ఉంటాడు.

అతనికి పనిచేసే మూగిపిల్లనే తనూ కుదుర్చుకుంది. అది తన భాషలో ఎన్నో కబుర్లు చెబుతుంది కాని అనూరాధ కవి అర్థంకావు.

ఓసారి వెర్రిది పెద్ద ఇంట్లోంచి కారియర్ తెస్తున్నట్టు చూసింది. మరి రెండురోజుల్లో కాఫీ అనీకూడా అక్కణ్ణించే వస్తున్నట్టు గ్రహించింది. శ్రీనివాసరావు ఇల్లుగలవారికి పేయింగ్ గెస్టు, బంధువో అర్థంకాలేదు.

అతను తినగా కారియర్లో వదిలేసినవి చూపిస్తూ వెర్రిది చెప్పినదానినిబట్టి అతను సరియైన పద్ధతిలో భోంచెయ్యడని తెలుసుకుంది అనూరాధ. ఒకో రోజున కూరతో అన్నం అంతా తినేసి చారు తాగేస్తాడు. అన్నం అంతా వదిలేసి, అప్పడాలు, పెరుగుపచ్చడి, వేపుడుముక్కలు తినేసి, కారం అని తిట్టుకుంటూ మజ్జిగ తాగేస్తాడు మరోరోజున. నవ్వూ వచ్చేది, జాలీ వేసేది అనూరాధకి.

గదిలో చీకటి చిక్కనవుతూంది.

లైటు వేసింది అనూరాధ. తలుపువార ఓ కవరు కనబడింది. తను తలుపు తోస్తున్నప్పుడు వారకి పోయి ఉండాలి. తీసింది. అన్నయ్యదగ్గరనించి. చదివింది.

ఆ ఉత్తరం నిండా తనని గురించి ఆత్రత ప్రకటించాడు అన్నయ్య. తనకి సరియైన గది దొరికిందా? ఇరుగుపొరుగు మంచివాళ్ళేనా? పనిమనిషి కుదిరిందా? వంటచేసుగుంటూ స్కూలుకి వెళ్ళడం మరీ ఇబ్బందిగా లేదు కద? ఉద్యోగం చేసే ఆడపిల్లలకి ఎదురయ్యే చిక్కుల్ని తలుచుకుని ఇంటిల్లిపాదీ బెంగగా ఉంటున్నారు. తరుచు ఉత్తరాలు రాయవలసింది. తన ఆరోగ్యం ఫరవాలేదు.

వెన్నుమీద చరిచినట్టయింది అనూరాధకి. ఇక్కడికి వచ్చిన తరవాత ఓ కార్డుముక్క రాసి పడేసింది. మరికొన్నాళ్ళకి ఎమ్. ఓ. పంపింది. ఇంటి ఊసు దాదాపు మరిచిపోయింది.

ఇంటిదగ్గిర అమ్మా, నాన్నా, ఇద్దరు తమ్ముళ్ళూ, ముగ్గురు చెల్లెళ్ళూ, అన్నయ్యా ఉన్నారు. తన తరవాతది పెద్దమనిషి అయి కూర్చుంది. అంతా చదువుకు వెలిగిస్తున్నారు. కొంచెం, నాలుగెకరాల మడిచెక్క తప్ప వేరే ఆధారం లేదు. అది వర్షాధారపు భూమి. పండితే పండినట్టు లేకపోతే లేనట్టు. పండిన ఏడు పెట్టుబడి కూడా కిట్టుబాటు కాదు. కొంప తనఖాకింద సావుకారు చేతిలో ఉంది. వడ్డీ మేరువురా పెరుగుతూంది. అన్నయ్య ఉన్నాడంటే వాడికి చాలాకాలంగా అనారోగ్యం. వాడి సంపాదన వాడి మందులకే [illegible] కుటుంబానికి ఏమీ అక్కరకి రాదు. ఈ పరిస్థితుల్లో హిందీపరీక్షలకి కట్టుకుని పాసై ఉద్యోగం సంపాదించింది తను.

డబ్బుమాట ఎలా ఉన్నా ఈ ఉద్యోగంవల్ల అనూరాధకి కొంత స్వేచ్ఛ, శాంతి దొరికాయి. అమ్మకి కీళ్ళనొప్పులు. పని చేసుకోలేక గొణుగుతూండటం. చెల్లెళ్ళు చెప్పినట్టు వినరు. ఇలా ఇంటిదగ్గిర ఎన్నో చికాకులు.

మెరుగైన కొత్త పరిస్థితుల్లో పాత వ్యక్తిని మరిచిపోవాలనుకోవడం సహజం. అనూరాధకూడా ఇక్కడికి రాగానే అంతే చేసింది. కాని ఇప్పు డేదో పెద్ద తప్పు చేసినట్టు బాధపడిపోతూంది.

ఇంటిదగ్గిర అంతా తననిగురించి ఆత్రత పడుతూంటే తనిక్కడ ఎంత సుఖంగా, నిర్భయంగా గడుపుతూంది! తనిక్కడ అన్నివిధాలా సుఖంగా ఉంది అని అన్నయ్యకి రాయాలన్నైనా తోచలేదు తనకి. నా ఆరోగ్యం ఫరవాలేదంటాడు అన్నయ్య. ఎప్పుడూ అంతే.

అనూరాధకి కన్నీళ్ళాగలేదు.

వెర్రిది ఓ మాటు తొంగిచూసి వెళ్ళిపోయింది.

అంతలో మధ్యతలుపు తెరుచుకుంది.

ఉలిక్కిపడింది అనూరాధ.

## 3

"ఎందు కేడుస్తున్నారు" అంటూ వచ్చి గడపమీద కూర్చున్నాడు శ్రీనివాసరావు.

పరిచయం చేసుకోవడం, ఉపోద్ఘాతం లాటిదేమీ లేకుండా అతనంత చనువుగా రావడం, పలకరించడం అనూరాధకి కొంచెం ఎబ్బెట్టుగా తోచింది. అయినా ఆ భావం ముఖంలో కనబడనివ్వడం బాగుండదని నవ్వేస్తూ, "మంచివారే! ఇంకా బట్టలు మార్చుకుని తల దువ్వుకోలేదన్నమాట. లేవండి" అంది.

ఎండవానలా కన్నీళ్ళలోనించే నవ్వు వెలిగిస్తున్న ఆమె ముఖంవైపు ఆశ్చర్యంగా చూస్తున్నాడు శ్రీనివాసరావు. ఆ దృశ్యం అతన్ని ఎంతగానో కదిలించివేసింది.

"మీ రెందుకే . . ."

"చెబుతాను. ముందు మీరు నేను చెప్పిన పని చెయ్యండి."

శ్రీనివాసరావు బుద్ధిమంతుడిలా లేచి పొడిబట్టలు కట్టుకుని ఫ్లాస్కు అనూరాధ కిచ్చాడు. "రెండు గ్లాసుల్లో పొయ్యండి" అన్నాడు.

అనూరాధ కాఫీ రెండు గ్లాసుల్లో పోసి అతని కొకటి ఇచ్చి తనొకటి తీసుకుంది. కాఫీ అందుకునేలోపున మరోసారి ఇందాకటి ప్రశ్నే అడిగాడు శ్రీనివాసరావు.

తనెందు కేడుస్తూందో అనూరాధకే సరిగా తెలియదు. తన అన్నయ్యకి కొంచెం జబ్బుగా ఉందని చెప్పింది. దానిమీద ఏవో రెండు సానుభూతి వాక్యాలు

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

| స్థలము | తేది | వేళలు | అడ్రసు |
| --- | --- | --- | --- |
| మదనపల్లి | 28 | ఉ. 9నుంచి మ.12 వరకు | బృందావన్‌లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. |
| కదిరి | 29 | —డిటో— | మెస్సర్స్. గొండ్రాల (బ్రదర్స్), కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్), పోస్టాఫీసు రోడ్డు. |
| తిరుపతి | 5 | ఉ. 9 నుంచి మ. 12 వరకు, సా. 3 నుంచి 5 వరకు | హోటల్ థీమాస్, ఎనెక్స్, లాడ్జింగ్ సెక్షన్. |
| చిత్తూరు | 6 | ఉ. 9 నుంచి మ. 12 వరకు | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్డు. |
| ఖర్గపూర్ | 4 | ఉ. 9 నుంచి 11 వరకు, సా. 3 నుంచి 5 వరకు | మెస్సర్స్. యునైటెడ్ మెడికల్ స్టోర్స్, ఎస్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్. |
| జంషెడ్‌పూర్ | 15 | ఉ.9 నుంచి 12 వరకు, సా. 4 నుంచి 6 వరకు | మెస్సర్స్. సిటీ కెమిస్ట్స్, సాక్చి. |

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్,
హెడ్డాఫీసు: మద్రాసు—4. బ్రాంచి: హైదరాబాద్—20 (ఆం.ప్ర.)

పెళ్ళికి అతను వెళ్ళిపోతాడనుకుంది. కాని అలా జరగలేదు.

"ఏమిటి జబ్బు?" అని అడిగాడు.

"ఏమైతేనేం? మూడేళ్ళబట్టి అనారోగ్యంగా ఉన్నాడు."

"మరెందుకు బాగుచేయించుకోలేదు?"

"సాగక."

"అంటే, డబ్బు లేకా?"

ఎంతో ఆత్మీయుడిలా కనిపించాడతను అనూరాధకి. మరీ దాపరికానికి ప్రయత్నిస్తే అతను నొచ్చుకుంటాడనిపించింది. అంచేత అతనడిగిన వాటన్నిటికీ సరళంగా సమాధానాలు చెప్పడం మొదలుపెట్టింది.

"అవును."

"ఇల్లుందా?"

"ఏదో పెద్దలు కట్టించిన మండువా లోగిలి ఉంది."

"దాన్ని అమ్మెయ్యకూడదూ?"

అతను మరీ చొరవ తీసుకుని సలహా ఇచ్చినట్టు తోచింది. మౌనం దాల్చింది.

"మీా కోపం వచ్చినట్టుంది" అని చిన్నబుచ్చుకున్నాడు శ్రీనివాసరావు.

"అబ్బే, కోపంకాదు" అంటూ మెత్తబడిపోయింది అనూరాధ. "దాన్ని అమ్మినా మన చేతికి ఏమీ రాదు."

ఆశ్చర్యంగా అంతలేసి కళ్ళు చేసుకుని చూశాడు శ్రీనివాసరావు.

అతి సామాన్య విషయాల్ని అర్థంచేసుకోలేని అతని అమాయికత్వాన్ని చూసి మనస్ఫూర్తిగా నవ్వింది అనూరాధ.

"అంటే, అది తనఖాకింద ఉంది. అమ్మినా వచ్చిన సొమ్ము అసలు పాయిదాల మొత్తంకింద జమకట్టుకుంటాడు షావుకారు."

జాలిగా దిగిపోయింది శ్రీనివాసరావు తల.

అతనితో మాట్లాడుతూనే తన పని చూసుకోవచ్చుననే ఉద్దేశంతో లేచి కుంపటి వెలిగించింది అనూరాధ. తన భోజనం ఎనిమిదింటికి అయిపోవాలి. పనిమనిషి గిన్నెలు తోమాలి. పొద్దున్న వచ్చి తోమితే తనకి వేళకి అందవని ఈ ఏర్పాటు చేసుకుంది.

"భూమి ఏమైనా ఉందా?" అడిగాడతను.

కుంపటిమీాద బియ్యంపెట్టి విసురుతూ, "నాలుగెకరాలు పల్లం ఉందనుకోండి. అది వర్షాధారపుభూమి. దాన్ని కొనడానికి ఎవరూ ముందుకురారు" అని భూమినిగురించి అతనడగబోయే వివరాన్ని ఊహించి చెప్పింది.

"అయితే మీా కుటుంబానికి ఆధారం మీా ఉద్యోగం ఒక్కటే అన్న మాట?"

"ప్రస్తుతానికి అంతే. మా తమ్ముడు స్కూల్ ఫైనల్ చదువుతున్నాడు. మా చెల్లెలు మెట్రిక్‌కి కడుతూంది. ఇలా వాళ్ళు నెమ్మదిగా అందుకువస్తే..."

తలుపు చప్పుడయితే వెనక్కి తిరిగి చూసింది అనూరాధ.

శ్రీనివాసరావు అక్కడ లేడు.

మధ్యతలుపు అప్పుడే మూసుకుంటూంది.

ఆతని హఠాద్గమనకంటే ఈ నిష్క్రమణం ఎక్కువ ఆశ్చర్యాన్ని కలిగించింది అనూరాధకి.

గది అవతల వరండాలో ఏదో నీడ కదిలినట్టయింది. గుమ్మంలోకి వెళ్ళి చూసింది.



కన్నెల వన్నెలు

చిత్రం—జి. బి. కృష్ణారావు (సికింద్రాబాద్)

పెద్ద ఇంటిలోకి నడుస్తూ శాంతమ్మ కనిపించింది.

మెరుపులు మెరుస్తున్నాయిగాని వాన లేదు. మాటల్లో పడి వాన ఎప్పుడు వెలిసిందీ తను గమనించ లేదు.

ఆవిణ్ణి చూసి, ఆవిడ తను ఇద్దర్నీ అంత సన్నిహితంగా చూడ్డం ఇష్టంలేక, శ్రీనివాసరావు అంత హఠాత్తుగా వెళ్ళిపోయాడని ఊహించింది అనూరాధ.

కుంపటిమీాద పెట్టిన గిన్నె ఓ పక్కకి ఒరిగి నీళ్ళు ఒలకగా నిప్పులు ఆరిపోతున్నట్టు చుంయ్‌మని ధ్వని వచ్చింది.

ఆ పని చూసుకోసాగింది అనూరాధ.

## 4

ఇది జరిగిన మూడోనాటి సాయంత్రం సూర్యుడు తన ఆఖరి కిరణాలతో తెలిమబ్బుల్ని కితకితలు పెడుతున్నాడు. సాహిత్యంలో ఆడవాళ్ల బుగ్గల్లా మబ్బులు సిగ్గుతో ఎరుపెక్కాయి.

బొట్టుపెట్టుకుంటూ మానిరాగాలు తీస్తూంది అనూరాధ.

మధ్యతలుపు చెరుచుకుంది.

అనూరాధ లేచి నిలబడింది తొందరగా. బొట్టు చెదిరింది.

శ్రీనివాసరావు వస్తూనే అనూరాధ కుడిచెయ్యి అందుకున్నాడు.

ఆమె కొంచెం ఆశ్చర్యపోయింది. కాని వెంటనే వదుల్చుకోవడానికి తటపటాయించింది.

"ఏం, మీారు ఒప్పుకున్నట్టేనా? మీారు ఊఁ అంటే చాలు, జరిగిపోతుంది మన పెళ్ళి" అన్నాడు శ్రీనివాసరావు ఎంతో మృదువుగా.

చిన్నమొన్నటి పరిచయంతో శ్రీనివాసరావు చాలా సరళంగానూ, సూటిగానూ మాట్లాడే స్వభావం కలవాడుగా కనిపించాడు అనూరాధకి.

మీకు లోకజ్ఞానం లేదనో అమాయికుడనో అని ఎవరిని గురించి అనుకుంటామో వాడు మనపట్ల తెలివితక్కువగా ప్రవర్తిస్తే, వాణ్ణి వారించడానికి వెంటనే మనకి నోరు రాదు.

అనూరాధ సరిగ్గా అలాటి పరిస్థితిలోనే పడింది.

అతని సున్నితమైన మనసు నొప్పిస్తానేమో అన్న భయంతో ఏమీా అనక మౌనంగా నేలచూపులు చూడసాగింది.

కొన్ని క్షణాలు అలా ఉండిపోయారు ఇద్దరూ.

దభీమని తలుపు తోసిన చప్పుడయ్యేసరికి ఉలిక్కిపడి, విడిపడ్డారు.

భయపడుతున్న ముఖంతో శాంతమ్మగారు గుమ్మంలో నిలబడ్డారు.

ఆవిడ నెలకాలు వణికింది.

ఇక్కడేదో ఘోరం జరుగుతూందనుకుని ఆవిడ పరిగెట్టుకుని వచ్చినట్టుంది. కంటబడిన దృశ్యం ఆవిడ భయాన్ని పోగొట్టినా, కోపాన్ని కలిగించింది.

"మీా గదిలోకి వెళ్లండి ముందు" అని శాసించింది శ్రీనివాసరావుని.

ఏనేదో చెయ్యరాని తప్పు చేసినట్టు శ్రీనివాసరావుకి ఈపాటికి పూర్తిగా నమ్మకం కుదిరింది. పిల్లిలా తన గదిలోకి వెళ్ళిపోయి తలుపు వేసుకున్నాడు.

సైగచేసి వెనుదిర్చి పంపేసి, "నాతో ఓ మాటు రండి" అని అనూరాధతో చెప్పి బయటికి నడిచింది శాంతమ్మ.

అయిష్టంగానే ఆవిడవెంట నడిచింది అనూరాధ.

హాల్లో ఒక గుండ్రటి బల్లదగ్గర సోఫాలో తను కూర్చుని ఎదురుగా ఉన్నదానిలో కూర్చోమని అనూరాధకి సూచించింది.

అనూరాధ కూర్చుంది. బల్లమీాద నారస్త్రీల రెక్కల తొట్టుకుంటూంది, తన హృదయంలా. పైన ఫాన్ తిరుగుతూంది.

పేక్కిపై పేపర్‌వెయిట్ ఉంచి శాంతమ్మగారు లోపలికి వెళ్ళిపోయారు.

ఒక చిన్న కార్డుతో తిరిగి వచ్చింది. "మీారు రేపే గది ఖాళీచేయాలి" అంటూ ఆ కార్డు బల్లమీాద ఉంచింది.

దానిని తీసుకోక అలా బల్లమీాద ఉండగానే చూసింది అనూరాధ. ఒక వ్యక్తి పేరూ, ఇంటినంబరూ, వీధిపేరూ ఉన్నాయి ఆ కార్డుమీాద.

"ఆయన మా మరిది. అతన్ని కలుసుకుంటే మీాకు బస ఏర్పాటుచేస్తాడు. నిన్ననే మా చెల్లెలుతో మీా విషయం మాట్లాడాను" అంది శాంతమ్మ తిరిగి సోఫాలో కూర్చుంటూ.

"థాంక్స్" అంది అనూరాధ వ్యంగ్యంగా. "నాకు ఇల్లు చూసే బాధ్యత మీాకు లేదనుకుంటాను."

"బాధ్యతమాటకేంగాని, నిష్కారణంగా ఖాళీ చేసెయ్యమంటున్నాననే బాధ ఉంటుంది గదా?"

నిష్కారణంగా ఏముంది? చేసే పాని చేస్తూ జాలి ప్రకటించేవాళ్ళంటే కోపం అనూరాధకి. ఉక్రోషం ఆగక అనేసింది: "నేనేదో తప్పు చేశాననే భావంతోనే ఖాళీ చెయ్యమంటున్నారు కదా?"

శాంతమ్మగారు కొంచెం ఆశ్చర్యపోయారు. "మీారలా అనుకోవడానికి కారణం ఏమిటో తెలియదు. నా ముఖం

కోపంగా ఉందేమో. అది కోపం కాదు. కడుపు తరుక్కుపోయే బాధ." ఆవిడ గొంతు కించెం బొంగురుపోయింది. సంబాళించుకుని మళ్ళీ అంది: "మీ ప్రేయసి కోరే నాశం చెయ్యమన్నది. ఇంతకీ శ్రీనివాసరావు ఏమంటున్నారు?"


ఆవిడ కళ్ళు తెరిచే సంగనాదిగా మాట్లాడుతూందని ఆశ్చర్యపడింది అనూరాధ. అదీగాక అసలు శ్రీనివాసరావు ఆవిడ ఏ పరిస్థితిలో చూసింది ఇందాకా? నూటికి, దాచుకుని లేకుండా చెప్పే తెగింపు కలిగింది అనూరాధకి.

"ఇప్పుడు పెళ్ళి చేసుకుంటామన్నారు."

తెల్లబోయింది శాంతమ్మ. నిజంగా నవ్వింది.

అప్పుడు దానికి పెదవులు తిరిగిన పంక్తిలోనో ఏదైనా బాధ ఉందో లేదో తెలియని స్పష్టంగా నిర్ణయించుకోలేకపోయింది అనూరాధ.


అఖిల ప్రపంచ ట్రాన్సిసర్



వెలరి రు. 10/-
బి సహాయ మయ్యేన
వాయిదాలో కొట.
ఎగుమతి నాణ్యత.
ప్రపంచ వి సాగే పెట్టబాక్, 3 బాండ్స్,
వెల రు. 320. ఉచిత గ్యారంటీ, సిటికి
వెంట వస్తుంది. వ్రాయండి!

ALLWORLD AGLNCY,
Kalyanpura, Delhi-6.


ఆవిడ నవ్వుతూనే, "ఇందాకా వెర్రిది వచ్చి ఆ రెండుగదులవైపూ చూపిస్తూ ఇలా (ఇక్కడ ఆవిడ తన చూపుడువేలిని మెడకి అడ్డంగా పోనిచ్చింది) అంటే శ్రీనివాసరావుగారి మీద పీక కోసేస్తున్నాడేమో అని భయపడి వచ్చాను. కాని అదే నయం. మిమ్మల్ని ఆయన పెళ్ళాడ్డం అంటే మా గొంతు కొయ్యడంకన్న ఘోరం" అంది.

అంతవరకూ శ్రీనివాసరావుమీద అనూరాధకి మంచిగాగాని, చెడ్డగాగాని ఏ అభిప్రాయం లేదు. కాని శాంతమ్మగారు అలా అనేసరికి ఆమెకి కోపం వచ్చింది. శ్రీనివాసరావు చాలా ఉత్తముడని, యోగ్యుడని చెప్పాలనుంది. మీరు తెచ్చిన చీర బాగులేదనో, ఎక్కువ ధర పెట్టి తెచ్చారనో అంటుంది మీ ఆవిడ. వెంటనే మీరు కొట్టువాడి పక్షం వహించి అతను చాలా నిజాయితీపరుడనీ, మీమీద ప్రత్యేకాభిమానం గలవాడనీ అని నిరూపించడానికి ప్రయత్నిస్తారు. ఇప్పుడు అనూరాధ మనస్థితికూడా అలాటిదే.

"మద్యని ఆయన్ని అవమానించకండి. బి. ఎ. ఆనర్సు. మూడువందలు వచ్చే ఉద్యోగం. అందగాడు. ఇంతకన్న . . ."

"ఇవన్నీ అతనే చెప్పాడా?"

"ఊ . . ."

"నా అంచనా బాగుంటే అవన్నీ నిజమే అయినా. ఇంతవరకు ఆ ఉద్యోగం ఆలాగే ఉంటూ వచ్చింది. ఉద్యోగం సర్వస్వం కాదనుకుని. రోజూ రెండుపూటా పదింటికి వెళ్ళేది ఆఫీసుకి కాదు. ఆ చిన్న ఒక్క పాడుపడిన వైరాగి మఠానికి."

"నేను నమ్మను!" అంది అనూరాధ. కాని ఏమన్నా ఉంతో నిమిత్తం లేకుండానే ఆమె కళ్ళు నీళ్ళతో నిండుతున్నాయి.

"ఒక్కటి గనక అబద్ధం అయివుంటే ఇప్పుడు నే చెప్పినవన్నీ మీరు నమ్మక్కర్లేకపోను."

"ఏమిటది?" అంది అనూరాధ ఆత్రంగా, అంత కంటె ఎక్కువగా ఆశగా. ఆ ఒక్కదాన్ని అబద్ధం చేయించుకున్నానని ఆశ ఉంది.

"మూడు రోజులు అతనితో మాట్లాడి ఆ విషయాన్ని మీరు గ్రహించలేకపోయారు. దాన్ని చెప్పడానికి అతని తల్లిని గనక నాకు నోరు రావటంలేదు."

అతని తల్లి! శ్రీనివాసరావు ఈవిడ కొడుకు! పెద్ద ఓసారి నంజ అతో ఈ విషయాన్ని చెప్పింది. మెడని ఫానోవైపూ, పక్కగదివైపూ చూసి, అంచెలేసి పట్టి అద్దంగా ఉంచుకుని, తన ఒకవైపు చూస్తూ, పోలి అభినయించింది. తన కన్నీటిలో అర్థం కాలేదు. శాంతమ్మ శ్రీనివాసరావుకి పొలిచ్చింది. అందు, తల్లి!

"ఏమి ఆలోచిస్తున్నారు? అన్ని పెళ్ళిచేసుకుంటే ఆ సమయకున్నట్టేనా?" అని నెమ్మదిగా లేచి ఫాన్ ఆన్‌చేసి వచ్చి కూర్చుంది శాంతమ్మ.

తను ఓడిపోతున్నట్టు అనిపించింది అనూరాధకి. ఉద్యోగం అగలేదు. తను అడ్డంగా దొరికిపోయి విస్తుపోయి చెప్పింది. కాని ఒక్క మాట చెప్పలేదు.

"పిచ్చిపిల్ల!" అనుకుంది శాంతమ్మ. ఆ క్షణంలో ఆవిడ కాలి నిప్పులు, వాయిస్తూ, కడుపు పడినాయి. ఆమెని సూటిగా చూడలేక ఆవిడ కళ్ళు ఫాన్‌వైపు చూడసాగింది.

అనూరాధకూడా ఎదరో తగ్గిపోతున్న ఆమె నెమ్మదిగా తిరుగుతున్న ఫాన్‌వైపే చూస్తూంది.

"అతనికి కాస్త కంపెనీ ఉంటుందని మిమ్మల్ని ఆ గదిలో దింపాను. ఇంత దూరం వస్తుందనుకోలేదు. తప్పనిసరిగా పరాయిదానిలా చూస్తూ వేరే ఉంటున్న అతను, మిమ్మల్ని ఇంత కావలిసినదానిలా చూస్తాడనుకోలేదు."

ఫాన్ మరీ మెల్లగా తిరుగుతూంది. అనూరాధ సరిగ్గా వినడంలేదు. ఆవిడ చెప్పలేక బాధపడుతున్న కఠినసత్యం అప్పుడే తనకి తెలిసిపోయినట్టు అనిపిస్తూంది.

చివరికి ఆవిడ అంది: "అతను కొంతకాలం మెంటల్ హాస్పిటల్‌లో ఉండి వచ్చాడు. ఇప్పటికీ అతనికి పూర్తిగా మతి స్థిమితం చిక్కలేదు."

ఫాన్ ఆగిపోయింది. రొదరొద అనే గోల మానేసింది పక్షి.

తలలు దిగిపోయాయి.

వెళ్ళడానికి మౌనంగా లేచింది అనూరాధ.

శాంతమ్మగారుకూడా లేచి ఎడ్రసు కార్డు అందించారు.

తీసుకుంటూ "థాంక్స్" అంది ఈసారి మనఃస్ఫూర్తిగానే అనూరాధ.

మెయిన్ షాప్‌లో అడుగుపెట్టవలసిన అనూరాధ ఆ మర్నాడే ఔట్‌హౌస్ కూడా ఖాళీచేసి వెళ్ళిపోయింది. ★


ఇంకాప్స్ అంటే

IMPCOPS

పరిశుద్ధమైన ఆయుర్వేద, సిద్ధ, యునాని మందు అనేది నిశ్చయము.

ఉత్పత్తిదారులు: ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్
లాటిస్ బ్రిడ్జి రోడ్, అడయార్, మద్రాస్-20

శాఖ ఆఫీసు తాడేపల్లి పోస్టు, గుంటూరు డిస్ట్రిక్, ఆంధ్రప్రదేశ్.

సేల్సు డిపోలు: 20/320A, ఎటిపాటివారి స్ట్రీటు గవర్నర్‌పేట, విజయవాడ 2, ఫోన్ నం. 6285 ■ 19 ప్రెస్ హాస్టల్ బిల్డింగ్సు, వీర్ సావర్కర్ రోడ్, హైదరాబాదు 27 ■ 27, కాసి విశ్వేశ్వరన్ టెంపిల్ స్ట్రీట్ గుల్బాన్‌పేట, బెంగుళూరు-2 (మైసూర్ స్టేట్) ■ 18, వాల్ మార్కెట్, మధురై P.O. ■ 4/186, మౌంట్ రోడ్, మద్రాస్-2, ఫోన్ నం 86520

ప్రముఖ మందుల వ్యాపారులవద్ద కూడ దొరుకును.

IMP-327/1 TSL

శ్రీ ఎంతోకాలంగా ఇంకాప్సుయొక్క ఇరవై ఐదవ వార్షిక సేవ